# మన పర్యావరణం

## జీవ, నిర్జీవ కారకాలు

1. భూమిని జీవగ్రహం అనడానికి కారణం?

జ. ఇది అసంఖ్యాక జీవులకు ఆవాసం కల్పిస్తున్నందువల్ల

2. భూమిపై పర్యావరణం అంటే?

జ. పరిసరాల్లోని జీవ, నిర్జీవ అంశాలు

3. భూమిపై ఉన్న సౌరశక్తి, గాలి, నీరు, నేల మొదలైన భౌతిక అంశాలను ఏమంటారు?

జ. నిర్జీవ పర్యావరణం

4. మానవ నిర్మిత పర్యావరణం?

జ. సామాజిక సాంస్కృతిక పర్యావరణం

5. భూమికి, సూర్యునికి మధ్య దూరం?

జ. 90, 960, 000 మైళ్లు

6. జీవుల పెరుగుదల, అభివృద్ధికి ముఖ్య కారకం?

జ. సౌరశక్తి

7. జీవుల శరీరాల్లోని నీటి శాతం?

జ. 70 – 75

8. నేల భాగాన్ని ఏమంటారు?

జ. శిలావరణం

9. భూమి ఉపరితలంపై ఉన్న మెత్తటి మట్టి?

జ. మృత్తిక

10. మొక్కలు ఆహారాన్ని స్వయంగా తయారు చేసుకోవడాన్ని ఏమంటారు?

జ. స్వయంపోషకాలు

11. జంతువులకు ఆహారం తయారు చేస్తాయి కాబట్టి, మొక్కలు?

జ. ఉత్పత్తిదారులు

12. మొక్కల ఉత్పత్తులను ఆహారంగా స్వీకరించే జంతువులు?

జ. వినియోగదారులు

13. ప్రథమ వినియోగదారులు(శాకాహారులు)?

జ. మొక్కలు, మొక్క భాగాలను ఆహారంగా స్వీకరించేవి

14. శాకాహార జంతువులను తినే జంతువులను ఏమంటారు?

జ. ద్వితీయ వినియోగదారులు

15. మాంసాహార జంతువులను ఏమంటారు?

జ. తృతీయ వినియోగదారులు

16. శాకాహార, మాంసాహారాన్ని తినే జంతువులు?

జ. సర్వాహారులు

17. నేలలో ఉండే మృత వృక్ష, జంతువుల శరీరాలను విచ్ఛిన్నం చేసేవి?

జ. విచ్ఛిన్న కారులు

18. ఆహారపు గొలుసు క్రమాన్ని గుర్తించండి?

జ. 1. ఉత్పత్తిదారులు → శాకాహారులు → మాంసాహారులు

2. మొక్కలు → మేక → పులి

3. మొక్కలు → కీటకాలు → తొండ → గద్ద → పాము

19. ఎడారి మొక్కల్లో నీటిని నిల్వ చేసుకునే భాగం?

జ. కాండం

20. ఒంటె నీరు లేకుండా ఎన్ని రోజులు జీవిస్తుంది?

జ. 10 రోజులు

21. మొక్క పెరుగుదలకు అనుకూలించే ఉష్ణోగ్రత?

జ. 30 నుంచి 40 డిగ్రీల సెంటిగ్రేడ్

22. ఆహారం ద్వారా మొక్కలు- జంతువుల మధ్య ఏర్పడే సంబంధాలు?

జ. ఆహారపు గొలుసు

23. ఉష్ణోగ్రత ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతం?

జ. ఎడారులు

24. పరిసరాలను వీలైనంత సహజ స్థితిలో ఉంచడాన్ని ఏమంటారు?

జ. పరిసరాల రక్షణ

SAKSHI

25. గాలిని శుభ్రపరచడానికి సాయపడేవి?

జ. అడవులు

26. మానవజాతి భవిష్యత్తులో సుఖంగా జీవించడానికి వేటిని రక్షించుకోవాలి?

జ. అడువులను, వాటి సంపదలను

27. మన అడవులను రక్షించడానికి ప్రభుత్వం జరుపుతున్న ఉత్సవం ఎప్పుడు ప్రారంభమైంది?

జ. 1950 నుంచి వనమహోత్సవం పేరుతో

28. వనమహోత్సవాన్ని ఏటా ఏ నెలలో జరుపుకుంటారు?

జ. ఆగస్ట్

29. సామాజిక అడవులు అంటే?

జ. బంజరు భూముల్లో పెంచే మొక్కలు

30. మన ఆర్థిక రంగంలో ప్రముఖ పాత్ర వహించేవి?

జ. అడవులు

31. భూమి మీద జీవరాశుల మనుగడకు ఆధారాన్నిచ్చే మండలాన్ని ఏమంటారు?

జ. జీవావరణం

32. జీవరాసుల మనుగడకు ఆధారం ఇవ్వలేని ప్రాంతాలు?

జ. నిర్జీవావరణం

33. జీవావరణం సహజ ప్రమాణం?

జ. ఆవరణ వ్యవస్థ

34. ఆహారపు గొలుసులో ఉత్పత్తిదారుల నుంచి వినియోగదారులకు అందజేసే శక్తి?

జ. క్రమంగా తగ్గుతుంది

35. ఆవరణ వ్యవస్థలో శక్తి దేని నుంచి లభిస్తుంది?

జ. సూర్యకాంతి

36. ఆవరణ వ్యవస్థలో ఆహారపు గొలుసులో ఓ స్థితి వద్ద లభించే శక్తినంతటిని ఏమంటారు?

జ. పోషకస్థాయి

37. నీటి కొలను ఆవరణ వ్యవస్థలో డై ఆటమ్స్?

జ. ప్రాథమిక వినియోగదారులు

38. ఓ జీవి, జీవన సరళి మరొక జీవి జీవన సరళితో ముడిపడి ఉండటాన్ని ఏమంటారు?

జ. అన్యోన్యాశ్రమం

39. ఒకే జాతి జీవుల మధ్య ఆహారానికి, స్థానానికి సహచరులతో ఏర్పరచుకునే సంబంధం?

జ. జాత్యంతస్థ పరస్పర సంబంధం

40. వేసవిలో తోటల్లో నివసించే నత్త బయటకు రాకుండా బొరియల్లోనే ఉండటాన్ని ఏమంటారు?

జ. గ్రీష్మకాల సుప్తావస్థ

41. ప్రదేశాన్ని బట్టి రాత్రి – పగటి ఉష్ణోగ్రతల్లో మార్పు ఎంతవరకు ఉంటుంది?

జ. 20 నుంచి 30 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు

42. సముద్ర మట్టంపై నుంచి ప్రతి 150 మీటర్లకు ఉండే ఉష్ణోగ్రత తగ్గుదల?

జ. ఒక డిగ్రీ సెంటిగ్రేడ్

43. శీతాకాలంలో మొక్కల జీవనం కనపడని ప్రాంతం?

జ. ధ్రువప్రాంతం

44. శీతాకాలమంతా నిద్రపోవడాన్ని ఏమంటారు?

జ. శీతాకాల సుప్తావస్థ

45. స్థిరోష్ణ జీవులకు ఉదాహరణ?

జ. పక్షులు, క్షీరదాలు

46. శాశ్వతంగా కొండ గుహల్లో నివసించే జంతువులకు లోపించే అవయవం?

జ. కళ్లు

47. అస్థిరోష్ణ జీవులకు ఉదాహరణ?

జ. అకశేరుకాలు, చేపలు, ఉభయజీవులు, సరీసృపాలు

48. ఎడారి మొక్కల ఆకులను కప్పి ఉంచే పొర?

జ. మైనం

49. పక్షుల విసర్జన పదార్థం?

జ. యూరిక్ ఆమ్లం

50. సుప్తావస్థను ప్రదర్శించే జీవి?

జ. హెర్జిహాగ్

51. గ్రీష్మకాల సుప్తావస్థ జరిపే కాలం?

జ. ఎండా కాలం

52. ఎక్కువ సంఖ్యలో శాకాహారులు లభించే ప్రాంతాలు?

జ. నీరు లభించే ప్రాంతాలు

53. ధ్రువప్రాంతంలో ఎక్కువగా కనిపించే జంతువులు?

జ. మాంసాహారులు

54. మంచినీటి, భౌతిక, రసాయనిక, జీవశాస్త్రీయ అంశాలను తెలిపేశాస్త్రం?

జ. లిమ్నాలజి

55. మంచినీటి లవణత శాతం?

జ. 1.8

56. గాలిలో ఆక్సిజన్ శాతం 21. నీటిలో ఆక్సిజన్ శాతం?

జ. 10

57. తక్కువ ఉష్ణోగ్రతల వద్ద ఆక్సిజన్ నీటిలో కరిగే స్వభావం?

జ. ఎక్కువ

58. నీటిలో లవణాల గాఢత పెరిగే కొద్ది ఆక్సిజన్ పరిమాణం?

జ. తగ్గుతుంది

59. సముద్ర జలంలో లవణాల శాతం?

జ. 3.5

60. సముద్రజలంలో అత్యధికంగా ఉండే లవణం?

జ. సోడియం క్లోరైడ్

61. సముద్రంలో 200 మీ.లోతు వరకు కిరణజన్య సంయోగక్రియకు అవసరమైన కాంతి లభించే ప్రాంతం?

జ. ఫోటిక్ మండలం లేదా యూఫోటిక్ మండలం

62. 2000 మీటర్ల లోతు వద్ద కాంతి లభించే ప్రాంతం?

జ. ఎఫోటిక్ మండలం

63. ఎబిస్సల్ మండలం అంటే?

జ. సముద్రంలో నీటి అడుగున భూమి వరకు ఉండే ప్రాంతం

64. అన్ని సముద్రాల ఉపరితల జలాల్లో ఉండే జీవులను ఏమంటారు?

జ. పెలాజిక్

65. కార్బన్ డై ఆక్సైడ్ తొట్టెలు(సింక్స్)గా వేటిని పేర్కొంటారు?

జ. సముద్రాలు

66. రిఫ్రిజిరేటర్లు, స్ప్రేయర్ల వల్ల గాలిలోకి విడుదలయ్యే వాయువు?

జ. క్లోరోఫ్లోరో మీథేన్

67. వాహనాల్లో దహనమై బయటకు వచ్చే వాయువులను తగ్గించడానికి ఉపయోగించాల్సింది?

జ. ఉత్ప్రేరకాలు(కెటలిస్ట్‌లు)

68. కర్మాగారాల నుంచి విడుదలయ్యే పొగలో రేణురూప కలుషితాలను తగ్గించడానికి వాడాల్సింది?

జ. స్థిర విద్యుత్ అవక్షేపాల పద్ధతి (ఎలక్ట్రో స్టాటిక్ ప్రిసిపిడేటర్)

69. భూమి కాలుష్యాన్ని వేటిద్వారా అరికట్టొచ్చు?

జ. వ్యర్థ పదార్థాలను పునఃచక్రీయం చేయడం వల్ల

70. దేన్ని మండిస్తే ట్రై మిథైల్ లెడ్ ఏర్పడుతుంది?

జ. పెట్రోల్

71. బొగ్గు గనుల ఎక్జాస్ట్‌లలో ఉండే ఉష్ణోగ్రత?

జ. 200 డిగ్రీల సెంటిగ్రేడ్‌లు

72. అత్యంత అనుకూల ఉష్ణోగ్రత?

జ. 10 నుంచి 30 డిగ్రీల సెంటిగ్రేడ్

73. మంచినీటి జీవుల శరీరంలోకి నీరు ఎలా ప్రవేశిస్తుంది?

జ. ద్రవాభిసరణం

74. మంచినీటిలో ఈదలేని జంతువులు కల్గినవి?

జ. సక్కర్లు

75. సముద్రపు నీరు అనేక రసాయనిక పదార్థాలను కల్గిన ద్రవం కాబట్టి దీనినేమంటారు?

జ. ప్రిబయాటిక్ సూప్/ ట్రై మోర్డియాల్ ద్రవం

76. భూమి మీద ఉద్భవించిన మొట్టమొదటి ప్రాణి?

జ. సైనోబ్యాక్టీరియా(నీలి ఆకుపచ్చ శైలం)

77. సముద్రపు నీటి నుంచి ఎక్కువ మొత్తంలో శుద్ధి చేసే మూలకం?

జ. మెగ్నీషియం, బ్రోమిన్

78. కేరళ సముద్ర తీరంలో ఇసుకలో ఉన్న రేడియో ధార్మిక పదార్థం?

జ. థోరియం

79. సముద్రపు ఇసుక నుంచి చేసిన ఏ పదార్థాన్ని కంప్యూటర్ పరిశ్రమలో వాడతారు?

జ. సిలికా

80. క్యాన్సర్ వ్యాధి చికిత్సకు ఉపయోగించేది?

జ. టాక్సాల్

SAKSHI